మహిళ తో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి ఏడాది జైలుశిక్ష

వినాయక్‌నగర్, జనవరి 17 : మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి ఏడాది సాధారణ జైలు శిక్ష విధిస్తూ నిజామాబాద్ నాల్గో అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వడ్డి హరికుమార్ శుక్రవారం తీర్పు వెల్లడించారు. మాక్లూర్ మండలం గుత్ప గ్రామానికి చెందిన గురజాల ప్రవీణ్ 27 జూలై, 2016న అర్ధరాత్రి ఓ మహిళ ఇంట్లోకి వెళ్లి అమర్యాదగా ప్రవర్తించాడు. ఆమె ఫిర్యాదు మేరకు మాక్లూర్ పోలీసులు ప్రవీణ్‌పై కేసు నమోదు చేశారు. శుక్రవారం నేరారోపణలు రుజువు కావడంతో ముద్దాయికి ఏడాది సాధారణ జైలుశిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలుశిక్ష

వినాయక్‌నగర్, జనవరి 17 : జిల్లాకేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 24 మందిపై కేసులు నమోదు చేశారు. అనంతరం ట్రాఫిక్ సీఐ ప్రసాద్ కౌన్సెలింగ్ నిర్వహించారు. శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా ఎల్లమ్మగుట్టకు చెందిన కాదాసి వినోద్, దుబ్బకు చెందిన బి.ప్రవీణ్, గంగాస్థాన్‌కు చెందిన రాంరెడ్డి, నాగారానికి చెందిన గోలీకార్ దినేశ్‌కు రెండు రోజుల చొప్పున, గాజుల్‌పేట్‌కు చెందిన గేనే సునీల్‌కు ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ నూర్జహాన్ తీర్పు చెప్పారు. మిగతా 19 మందికి రూ.43,500 జరిమానా విధించారు.

న్యూసెన్స్ చేసిన వ్యక్తికి ఏడాది..

వినాయక్‌నగర్, జనవరి 17 : నగరంలోని అర్సపల్లికి చెందిన ఇమ్రాన్ బిన్ అయిద్ ఈ నెల 13న మద్యం మత్తులో న్యూసెన్స్ చేశాడు. స్థానికుల సమాచారం మేరకు ఆరోటౌన్ పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం కోర్టులో హాజరుపర్చగా.. ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించారని పోలీసులు తెలిపారు.

భూములకు పట్టాలు అందజేయాలని వినతి

తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న చైతన్‌నగర్ గ్రామస్తులు

పొతంగల్, జనవరి 17 :వ్యవసాయ భూముల పట్టాలు అందజేయాలని కోరుతూ చైతన్‌నగర్ గ్రామ రైతులు తహసీల్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. 2008లో ప్రభుత్వం వ్యవసాయభూములు లేని 90 మంది రైతులను గుర్తించి, 17 గుంటల చొప్పున భూమి ఇచ్చి, సుమారు 50 మందికి పట్టాలను అందజేశారని తెలిపారు. మిగతా వారికి కూడా పట్టాలు అందజేయాలని కోరారు. నాయకులు మక్కయ్య, సునీల్, సాయిలు, గంగు బాయి, కవిత, నాగులు, రైతులు పాల్గొన్నారు.

టీయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతిగా సత్యనారాయణరెడ్డి నియామకం

డిచ్‌పల్లి, జనవరి 17 : టీయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాధిపతిగా డాక్టర్ మావురపు సత్యనారాయణరెడ్డిని నియమిస్తూ వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సత్యనారాయణరెడ్డి పీహెచ్‌డీ అనంతరం అమెరికాలోని ప్రఖ్యాత రడ్ గర్ల్స్ విశ్వవిద్యాలయంలో క్యాన్సర్ వ్యాధి నివారణకు జరిగిన పరిశోధన ఫలాలుగా పది అంతర్జాతీయ పేటెంట్లు సొంతం చేసుకోవడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం వైస్‌ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న సత్యనారాయణరెడ్డి.. గతంలో అడిషనల్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినర్‌గా, పబ్లికేషన్ సెల్ ఈక్వల్ ఆపర్చునిటీ సెల్‌కు డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు.

ఆలయంలో చోరీ చేసిన దొంగకు జైలుశిక్ష

శక్కర్‌నగర్, జనవరి 17: బోధన్ మండలంలోని మంగళ్‌పాడ్ శివారులో ఉన్న గంగమ్మ ఆలయంలో 2024 జూలై 3న చోరీకి పాల్పడిన అదే గ్రామానికి చెందిన జులుపాల రాములుకు ఏడాది సాధారణ జైలుశిక్ష విధిస్తూ బోధన్ అదనపు న్యాయమూర్తి ఈ.సాయిశివ శుక్రవారం తీర్పు చెప్పారు. హుండీలోని సుమారు రూ.2వేలతో పాటు అమ్మవారి ఆరు గ్రాముల పుస్తెలు, 20 గ్రాముల మెట్టెలు చోరీకి గురయ్యాయి. నిందితుడిని గుర్తించి అప్పటి ఎస్సై వంశీకృష్ణ అరెస్ట్ చేశారు. నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి శిక్ష విధించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S. Shriram Finance Ltd, Armoor branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Raidi Rajeshwar** S/o. Raidi Rajanna, Age 40 Yrs, Occ:Business, R/o. H.No.7-72, Mothe (V) Velpur (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF PROPERTY

The Open place lies in Survey No. 1374/2/2 and in 11th Block, Residential zone Property situated at Velpur Village and Mandal, District Nizamabad Gram Panchayat Velpur, Mandal Parishad: Velpur, District and Zilla Parishad Nizamabad, Registration District Nizamabad and Registration Sub District Bheemgal Admeasuring Total Site area 86'-0"x110'-6"=9503.00 Sq.Fts or **1055.88 Sq.Yards or 883.17 Sq.Mtrs** **Bounded as below: North:** G.P.Road **South:** G.P.Road **East:** Open Place of Jantha Saireddy **West:** Open place of Aleti Surendhar & Mohan

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell: 9848094409

కొనసాగుతున్న నీటివిడుదల

మోర్తాడ్, జనవరి 17: యాసంగి పంటకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటివిడుదల కొనసాగుతున్నది. శుక్రవారం కాకతీయకాలువకు 2875 క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 250, గుత్ప లిఫ్ట్‌కు 135, సరస్వతీకాలువకు 700, వరదకాలువకు 5వేలు, మిషన్ భగీరథకు 231క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. లక్ష్మీకాలువ ద్వారా డీ1కు 4క్యూసెక్కులు, డీ2కు 25క్యూసెక్కులు, డీ3కి 140 క్యూసెక్కులు, డీ4కు 81 క్యూసెక్కులు, వేంపల్లి ఎత్తిపోతల యూనిట్ 1కు 8క్యూసెక్కులు, యూనిట్2కు 105, బోదెపల్లి ఎత్తిపోతలకు 8, నవాబ్ ఎత్తిపోతలకు 39 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **YLALA BANGLA RAJENDER,** H.No.1-4/1, Yelalawada, Vil & Mdl. Morthad, Dist. Nizamabad, T.S., Changed my name as **YELALA RAJENDHAR REDDY** S/o. Yelala Rajeshwar (new name)

NTZ-338395

CHANGE OF NAME

I, **YLALA LAVANYA,** H.No.1-4/1, Yelalawada Vil & Mdl. Morthad, Dist. Nizamabad, T.S., Changed my name as **YELALA LAVANYA REDDY** W/o. Yelala Rajendhar Reddy (new name)

NTZ-338395

CHANGE OF NAME

I, **YLALA BANGLA RAJESHWAR,** H.No. 1-4/1, Yelalawada, Vil & Mdl. Morthad, Dist. Nizamabad, T.S., Changed my name as **YELALA RAJESHWAR** S/o. Yelala Somanna (new name)

NTZ-338395

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నగరంలో అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ నీతూకిరణ్

కంఠేశ్వర్, జనవరి 17 : నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులను మేయర్ దండు నీతూకిరణ్.. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. నగరంలోని 35వ డివిజన్‌లో ఉన్న జైన్ మందిర్ ఎదుట, 36 డివిజన్‌లోని ఛత్రపతి హనుమాన్ ఆలయం వద్ద సీసీ డ్రైనేజీ పనులు, 37వ డివిజన్‌లోని అంబేద్కర్ కాలనీలో, 43వ డివిజన్‌లోని హమాల్‌వాడీ దర్గా ప్రాంతంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, కాంపల్లి ఉమారాణి, స్రవంతిరెడ్డి, మున్సిపల్ ఇంజినీర్లు సుదర్శన్‌రెడ్డి, పావని పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

పండరి

సాయిశివ

స్ఫూర్తి

కంఠేశ్వర్, జనవరి 17 : మహారాష్ట్రలోని నాగ్‌పూర్ జిల్లాలో ఈనెల 18 నుంచి 22 వరకు నిర్వహించే 62వ జాతీయస్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు సాయిశివ, పండరి, స్ఫూర్తి ఎంపికైనట్లు బ్యాడ్మింటన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ శుక్రవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మానస గణేశ్, రమణ, ఉపాధ్యక్షులు కిశోర్, కిషన్, రంజిత్, నర్సయ్య, రాజ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, కోశాధికారి రాజేశ్వర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కార్యదర్శి కృష్ణమూర్తి, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జిల్లా స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ నీరజ, సభ్యులు అభినందించారు.

జాతీయ క్రీడాకారులకు సన్మానం

క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి, జనవరి 17 : జమ్ముకశ్మీర్‌లో డిసెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొని తెలంగాణ జట్టు విజయానికి కృషిచేసి, బంగారు పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జక్రాన్‌పల్లి మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జితేందర్‌నాయక్, లక్ష్మణ్, అక్బర్, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేశ్‌గౌడ్, గంగామోహన్, సొప్పరి వినోద్ పాల్గొన్నారు.

'ఫ్రైడే - డ్రైడే' తనిఖీ

డిచ్‌పల్లి, జనవరి 17 : మండలంలోని ధర్మారం(బీ)లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తనిఖీ చేశారు. దోమలు వృద్ధి చెందకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నీటి నిల్వ ప్రాంతాలని గుర్తించి స్థానిక కార్యదర్శికి నివేదిక అందించాలని ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్‌కు సూచించారు. ఆయన వెంట సూపర్‌వైజర్ దేవపాల, రాజేందర్, మహాలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి క్రీడలు

సిరికొండ, జనవరి 17: గడ్కోల్‌లో రెండు రోజులపాటు కొనసాగిన సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో గడ్కోల్ అమరవీరుల స్మారకార్థం నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ గురువారం రాత్రి ముగిసింది. వాలీబాల్ పోటీల్లో విజేతగా కొండాపూర్ జట్టు, రన్నర్‌గా పడకల్ జట్టు నిలిచింది. కబడ్డీ పోటీల్లో విన్నర్‌గా ముషీర్‌నగర్, రన్నర్‌గా చీమన్‌పల్లి జట్టు నిలిచాయి. విజేతలకు సీపీఐ ఎంఎల్ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యుడు ప్రభాకర్ హాజరై బహుమతులు అందజేశారు. రాష్ట్ర నాయకులు రామకృష్ణ, దేవారాం, ముత్తెన్న, గంగాధర్, సురేశ్, ఎన్ఆర్ఐలు శ్రీనివాస్, తిరుమల, రమేశ్, సత్తెమ్మ, పీవో డబ్ల్యూ నాయకురాలు రమ, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వినాయక్‌నగర్/ రుద్రూర్, జనవరి 17 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. నగరంలోని వినాయకనగర్‌లో ఉన్న రిలయన్స్ మాల్‌లో సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ ప్రసాద్, ఎస్సై చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని అంగడిబజార్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణపై హెడ్ కానిస్టేబుల్ సురేశ్, కానిస్టేబుళ్లు అమీర్, సతీశ్ అవగాహన కల్పించారు.

బారికేడ్ల అందజేత

నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ఏసీపీ నారాయణ శుక్రవారం 50 బారికేడ్లను అందజేశారు. నగరంలోని మెడికవర్ దవాఖాన వారి సౌజన్యంతో వీటిని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బందితోపాటు దవాఖాన మార్కెటింగ్ హెడ్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ

క్షేత్రస్థాయిలో సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న సర్వే.. పరిశీలించిన అధికారులు

చెంగల్‌లో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

డిచ్‌పల్లి మండలం దూస్‌గాంలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 17 : రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల గుర్తింపు కోసం చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే కొనసాగుతున్నది. పలు గ్రామాల్లో చేపట్టిన సర్వేను అధికారులు శుక్రవారం పరిశీలించారు. భీమ్‌గల్ మండలంలోని చెంగల్‌లో కొనసాగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలకు సంబంధించిన సర్వేను అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. డిచ్‌పల్లి మండలం దూస్‌గాం గ్రామంలో సర్వేను ఆర్డీవో రాజేంద్రకుమార్ పరిశీలించారు. రుద్రూర్ మండలంలోనని అంబం, అక్బర్‌నగర్ గ్రామాల్లో చేపట్టిన సర్వేను ప్రత్యేకాధికారిణి నిర్మల, తహసీల్దార్ తారాబాయి, ఎంపీడీవో సురేశ్‌బాబు పరిశీలించారు. చందూర్ మండలంలోని పలు గ్రామాల్లో తహసీల్దార్ శాంత సర్వే పరిశీలించారు. మోస్రా మండలంలోని గోవూర్‌లో మండల ప్రత్యేకాధికారి రమేశ్, తహసీల్దార్ మారుతి, ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడుగులో సర్వేను తహసీల్దార్ మాలతి పరిశీలించారు.

'రైతు భరోసా' సర్వే పరిశీలన

మాక్లూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న రైతు భరోసా సర్వేను ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్ శుక్రవారం పరిశీంచారు. మండల కేంద్రంలో అధికారులు తహసీల్దార్ శేఖర్, గిర్దావర్ షఫీ, సిబ్బందితో కలిసి సర్వే నిర్వహిస్తున్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న ట్రైనీ కలెక్టర్ మాక్లూర్‌లో రైతు భరోసా సర్వేను పరిశీలించారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించాలని సూచించారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం

అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ వివేకానందరెడ్డి

మోర్తాడ్, జనవరి 17: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రవాణాశాఖ ముందుకు వెళ్తున్నదని ఆర్మూర్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వివేకానందరెడ్డి అన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. మద్యం సేవించడం, నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనాలు నడపడం వంటి కారణాలతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అర్హులకు పథకాలు అందేలా చూడాలి

బోధన్‌లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్, జనవరి17: సంక్షేమ పథకాలు అర్హులకు అందించేలా ప్రతి నాయకుడూ కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని లయన్స్ కంటి దవాఖాన హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన బూత్ కమిటీ, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, స్థానిక నాయకులు బి.గంగాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమిపూజ

బోధన్/ఎడపల్లి/రెంజల్, జనవరి17: బోధన్ పట్టణంతోపాటు ఎడపల్లిలోని ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసాయంతో చేపట్టాల్సిన ఇంటి నమూనాను ఎంపీడీవో కార్యాలయంలో నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ భవనాన్ని పరిశీలించి, ఖర్చులు ఎక్కువ చేసుకోకుండా ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఎడపల్లిలో మండల నాయకులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, శంకర్ నాయుడు, ఎల్లయ్య యాదవ్,విజయ్ గౌడ్, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని దండిగుట్ట, అంబేద్కర్‌నగర్ గ్రామాల్లో జీపీ భవనాల నిర్మాణ పనులకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మోబిన్‌ఖాన్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, పీఆర్ డీఈ రాజయ్య, మాజీ సర్పంచులు ఖలీంబేగ్, రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మగ్గం శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి, జనవరి 17 : ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధిశిక్షణ సంస్థ – డిచ్‌పల్లి ఆధ్వర్యంలో మగ్గం వర్క్ ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19–40 సంవత్సరాల వయస్సు ఉండి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన మహిళలు అర్హులని తెలిపారు. 30 రోజుల పాటు శిక్షణలో ఉచిత భోజనం, హాస్టల్‌వసతి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని లేదా 08461–295428 నంబర్‌కు ఫోన్‌చేయాలని సూచించారు.

రోడ్లపై గుంతలు పూడ్చివేత

గుంతలను పూడ్చివేయిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్, జనవరి 17 : నిజామాబాద్–బోధన్ రహదారిపై సారంగాపూర్ గ్రామం వద్ద ప్రమాదకరంగా మారిన గుంతలను బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల నాయకులు ఎండీ. అక్బర్ నవాజుద్దీన్, ఇమ్రాన్ తోపాటు వల్లెపు రాజు శుక్రవారం పూడ్చివేయించారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో పలువురు ప్రమాదాల బారిన పడ్డారని, మరమ్మతులు చేయించాలని నెల రోజుల క్రితం అధికారులతోపాటు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు ముగ్గురు కూలీలతో గుంతలను పూడ్చివేయించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

పొతంగల్ తహసీల్దార్‌గా గంగాధర్

- కోటగిరి తహసీల్దార్‌కు బాధ్యతలు అప్పగింత
- నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

పొతంగల్, జనవరి 17 : పొతంగల్ తహసీల్దార్ మల్లయ్య దీర్ఘకాల సెలవులపై వెళ్లారు. దీంతో అత్యవసర రెవెన్యూ సేవలకు వచ్చే మండల ప్రజలు తాత్కాలిక తహసీల్దార్‌తో పనులు కాక ఇబ్బందులు పడుతున్నారని నమస్తే తెలంగాణ దినపత్రికలో శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు తాత్కాలిక తహసీల్దార్‌గా సురేందర్‌నాయక్ స్థానంలో కోటగిరి తహసీల్దార్ గంగాధర్‌కు కోటగిరితో పాటు పొతంగల్ తహసీల్దార్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించనున్నారు.

నిజామాబాద్ జిల్లా ఫైర్ ఆఫీసర్‌గా టి.పరమేశ్వర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న పరమేశ్వర్‌కు తాత్కాలిక ఉద్యోగోన్నతి కల్పిస్తూ నిజామాబాద్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్‌గా నియమించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్‌రావుతోపాటు సిబ్బంది స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

– వినాయక్‌నగర్, జనవరి 17

పురస్కార గ్రహీతకు కలెక్టర్ అభినందన

పట్వారి తులసికి జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్

ఆర్మూర్‌టౌన్, జనవరి17: జాతీయ స్థాయిలో భారత సేవా రత్న పురస్కారం అందుకున్న సందర్భంగా పట్వారి తులసి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయనను అభినందించారు. సంఘ సేవలో ఎల్లప్పుడూ ముందుంటూ, విద్యార్థులు, ప్రజలకు సేవ చేసి జాతీయ స్థాయిలో భారత సేవా రత్న పురస్కారం అందుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు.

మిషన్ భగీరథకు అడుగడుగునా లీకేజీలు

కమ్మర్‌పల్లిలో మిషన్‌భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడి వృథాగా పోతున్న నీరు

మోర్తాడ్, జనవరి 17: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో మిషన్‌భగీరథ పైప్‌లైన్‌కు అడుగడుగునా లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో పూర్తిస్థాయిలో ఇండ్లకు నీరు అందడం లేదు. ఆరునెలల క్రితమే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సుమారు రూ.రెండు లక్షల వ్యయంతో పైప్‌లైన్‌కు మరమ్మతు చేయించారు. అయినా లీకేజీలు ఆగడం లేదు. ఇదిలా ఉండగా ఉదయం గ్రామానికి మున్సిపల్ నుంచి తాగునీరు సరఫరా అవుతున్న సమయంలోనే మిషన్‌భగీరథ నీరు ఇస్తున్నారని, రెండూ ఒకేసారి సరఫరా అయితే ఎలా పట్టుకోవాలని ప్రశ్నిస్తున్నారు. మిషన్‌భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి సాయంత్రం నీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

'డబుల్' ఇండ్లు అందించకపోతే ఆక్రమిస్తాం

తహసీల్దార్ మాలతికి వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

ధర్పల్లి, జనవరి 17 : మండలకేంద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తయి చాలా కాలం అయినప్పటికీ లబ్ధిదారులకు అందించకుండా నిరుపయోగంగా వదిలేశారని, అర్హులకు అందించకపోతే ఇండ్లను ఆక్రమిస్తామని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేశ్ అన్నారు. నిరుపేదలతో కలిసి తహసీల్దార్ మాలతికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

బ్రిడ్జిపై బోల్తాపడిన కారు

గూపన్‌పల్లి బ్రిడ్జి వద్ద బోల్తా పడిన కారు

వినాయక్‌నగర్, జనవరి 17 : నగర శివారులోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో ఉన్న గూపన్‌పల్లి బ్రిడ్జిపై శుక్రవారం ఓ కారు బోల్తా పడి పల్టీలు కొట్టింది. గూపన్‌పల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో ప్రయాణిస్తుండగా.. అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించే క్రమంలో కారు బోల్తాపడి బ్రిడ్జి సైడ్ వాల్‌ను ఢీకొని నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులకు గాయాలు కాలేదు. కారు బ్రిడ్జిపై నుంచి కిందపడితే పెద్ద ప్రమాదం జరిగి ఉండేది. కారును క్రేన్, పొక్లెయిన్ సహాయంతో అక్కడినుంచి తొలగించారు.

పీహెచ్‌సీ తనిఖీ

ఏర్గట్ల, జనవరి 17: ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని ఆర్మూర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 23న మోర్తాడ్ ప్రభుత్వ దవాఖానలో మగవారికి కుటుంబ నియంత్రణ (వ్యాసెక్టమీ) ఆపరేషన్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ చేయించుకునేవారిని మోర్తాడ్ ప్రభుత్వ దవాఖానకు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారిణి రక్షితారెడ్డి, సబ్ యూనిట్ అధికారి సాయి, హెచ్ఈవో సీహెచ్ మోతిరాం, సిబ్బంది ఉన్నారు.

భీమ్‌గల్ సీఐగా సత్యనారాయణ

భీమ్‌గల్, జనవరి17: భీమ్‌గల్ సీఐగా పొన్నం సత్యనారాయణను నియమిస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇది వరకు సీఐగా ఉన్న నవీన్‌ను ఉన్నతాధికారులు ఇటీవల కమిషనరేట్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. పొన్నం సత్య నారాయణ రామగుండం సీసీఎస్‌లో బాధ్యతలు నిర్వహించారు.

బోధన్‌కు చేరిన రథయాత్ర

శక్కర్‌నగర్, జనవరి 17: ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా నిర్వహిస్తున్న 'వేయి గొంతుకలు.. లక్ష డప్పులు.. రథయాత్ర' శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్‌కాలనీకి చేరింది. రథయాత్ర కళామండలి రాష్ట్ర కోఆర్డినేటర్ (జిల్లా ఇన్‌చార్జి) మచ్చ దేవేందర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 23న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళామండలి జిల్లా అధ్యక్షుడు నల్ల మహేందర్ మాదిగ, డప్పు కళాకారులు మండలి అధ్యక్షుడు డప్పు సంతోష్ మాదిగ, డోల నర్సింగ్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి లసింగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గోనేవార్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **కవి శంకర్‌కు చిమ్నీ సామ్రాట్ పురస్కారం -** సుభాష్‌నగర్, జనవరి 17 : జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ కవి చెన్న శంకర్ భైంసా శ్రీ హంస వాహినీ సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో చిమ్నీ సామ్రాట్ పురస్కారం – 2025 శుక్రవారం అందుకున్నట్లు సంస్థ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి సందర్భంగా 1200 చిమ్నీ కవితలను రాసినందుకు పురస్కారాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.
- **హైదరాబాద్‌కు కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లు -** ఖలీల్‌వాడి, జనవరి 17: ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) నాయకులు శుక్రవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. టీయూసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి .సుధాకర్ మాట్లాడుతూ.. సమస్యలను స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు విన్నవించేందుకు తరలివెళ్లినట్లు తెలిపారు. తరలిన వారిలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈశ్వరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హేమలత, సుమలత ఉన్నారు.
- **చందూర్ పల్లె దవాఖానకు వాటర్ ప్యూరిఫయర్ వితరణ -** చందూర్, జనవరి 17 : మండలకేంద్రంలోని పల్లె దవాఖానకు మండలంలోని ఆర్ఎంపీలు వాటర్ ప్యూరిఫయర్ యంత్రాన్ని శుక్రవారం వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపీలు గాండ్ల సాయన్న, కొడెకర్ వేణు, అందె లక్ష్మణ్, కరిపె గంగాధర్, గ్రామ పెద్దలు దశగౌడ్, సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **బ్యాగుల్లో మొక్కలు పెంచాలి -** మోర్తాడ్, జనవరి 17: గ్రామాల్లోని నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తయిన నేపథ్యంలో బ్యాగుల్లో విత్తనాలను విత్తాలని ఎంపీడీవో తిరుమల సూచించారు. శుక్రవారం తిమ్మాపూర్ గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీవో శ్రీధర్, కార్యదర్శి మహిపాల్ ఉన్నారు.
- **అర్హులందరికీ రేషన్ కార్డులు-** ఆర్మూర్‌టౌన్, జనవరి17: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ రేషన్ కార్డు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్మూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ లింగాగౌడ్ అన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో వార్డు ఆఫీసర్ చక్రధర్ సర్వేను చేపట్టారు. ఈ సర్వేలో లింగాగౌడ్ పాల్గొని మాట్లాడారు.
- **30లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి-** ఆర్మూర్‌టౌన్, జనవరి17: పట్టణంలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ 1, 3, 5 పరీక్షల ఫీజు ఈనెల 30వ తేదీ వరకు చెల్లించాలని ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.500 అపరాధ రుసుముతో ఫిబ్రవరి 10వ తేదీ వరకు చెల్లించవచ్చని సూచించారు.
- **సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత-** ఏర్గట్ల, జనవరి 17: మండల కేంద్రంతోపాటు మండలంలోని తొర్తి, బట్టాపూర్ గ్రామాల్లో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్, డీసీసీ డెలిగేట్ గడ్డం జీవన్‌రెడ్డి, బెజ్జారం భాను, రెండ్ల రాజారెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.
- **సైబర్ నేరాలపై అవగాహన సదస్సు -**బాల్కొండ, జనవరి 17: మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో వెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. రైతులు, కూలీలకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రసాద్, రవి, సాయి ప్రసన్న పాల్గొన్నారు.